క్లుప్తంగా

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక


గుర్రం శేఖర్, అధ్యక్షుడు

పెద్దవంగర: టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నికను బుధవారం ఎర్ర వెంకన్న సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుర్రం శేఖర్, ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా తాళ్లూరి రాయలు, గంగారపు స్రవంతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా అలువాల అజయ్‌కుమార్, కార్యదర్శులుగా కొయ్యడ సదయ్య, కాసమల్ల సైదమ్మ, జాలిగామ మాధవి నియమితులయ్యారు. కాగా జిల్లా డెలిగేట్స్ కోట జనార్దన్, మారేటి రవికుమార్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా ధర్మారపు రమేష్ ఎన్నికయ్యారు.

ఎస్పీ నాగరాజు పూజలు



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో డీజీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్పీ నాగరాజు ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని బుధవారం దర్శించుకున్నారు. వందలాది మంది యువకులు ఆయనను కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండున్నర ఏళ్ల సర్వీస్ ఉన్నప్పటికీ వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు, అనుమతి వస్తే రాజకీయాల్లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.
మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని బాలరాముని ప్రతిష్ఠ విజయోత్సవాలకు ఎస్పీ నాగరాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంబేడ్కర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా శ్రవణ్



దంతాలపల్లి: మండల కేంద్రం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దర్శనాల శ్రవణ్‌ను ఎన్నుకున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఉపాధ్యక్షులుగా నెమ్మది ఉపేందర్, కొమ్ము మురళీ, ప్రధాన కార్యదర్శులుగా మిడుతపెల్లి హరీశ్‌ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

వాహనాలు జాగ్రత్తగా నడపాలి



మహబూబాబాద్ రూరల్: వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలు నడపాలని మహబూబాబాద్ రూరల్ సీఐ బి.రమేష్ అన్నారు. రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామానికి వెళ్లే దారిలోగల చెట్లకు బుధవారం రేడియం స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై వి.దీపిక రెడ్డి, ఏఎస్సై ఉల్లిరాముల సూరయ్య, పీసీ బోడ బాలరాజు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



పెద్దవంగర: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం టీపీయూఎస్ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ హెచ్ఎం శ్రీనివాస్, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, శివకుమార్, రంజిత్, వెంకన్న పాల్గొన్నారు.
మహబూబాబాద్ అర్బన్: జిల్లా ఇంటర్ విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం క్యాలెండర్‌ను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సమ్మెట సత్యనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు సదానందం, జనరల్ సెక్రెటరీ నాయిని వీరేందర్, మధు, అశోక్, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందిస్తాం

గార్ల: గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024 అడ్మిషన్ల కోసం కళాశాల అధ్యాపక బృందం మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూళ్లను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు మాట్లాడుతూ.. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నందున విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జోగ్యా, వేముల రవీందర్, శ్రీనివాస్, రాంబాబు, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

కురవి: సీరోలు ఎంపీటీసీ తేజావత్ భోజ్యానాయక్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బుధవారం ఎంపీ కవిత భోజ్యానాయక్ ఇంటికి వెళ్లి పరామర్శించారు.

అధికారులు గైర్హాజరైతే చర్యలు తప్పవు

● ఎమ్మెల్యే మురళీనాయక్


కేసముద్రం: సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం: ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరుకాకపోవడం బాధాకరమని, మరోసారి ఇలా జరిగితే అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ ఆవరణంలో గల రైతువేదిక భవనంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ జలాలు తమ గ్రామాలకు రావడంలేదంటూ పలువురు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులు ఎవరైనా వచ్చారా అని అడిగారు. దీంతో సభకు ఆ శాఖకు సంబంధించిన అధికారులతోపాటు, ఇతర శాఖల అధికారులు ఎక్కువ మంది రాకపోవడంతో ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పలు సమస్యలను ప్రజాప్రతినిధులు సభలో ప్రస్తావించారు. సర్పంచ్ పదవి కాలం ముగిసిపోతున్న సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేను ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు. కాగా సర్పంచుల పదవి కాలాన్ని పొడగించాలని సర్పంచులు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. కాగా కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ, వెంటనే అతన్ని బదిలీ చేయాలంటూ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీఓ రవీందర్‌రావు, కోఆప్షన్ మెంబర్ నజీర్, సర్పంచులు రామ్మూర్తి, రామన్న, శ్రీను ఎంపీటీసీ వెంకన్న, అధికారులు పాల్గొన్నారు.

రెడ్యా హయాంలో అభివృద్ధి జరగలేదు

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్


చిన్నగూడూరు: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

చిన్నగూడూరు: డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హయాంలో నియోజకవర్గంలో ఏ ఊరు చూసినా ఎలాంటి అభివృద్ధే జరుగలేదని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉన్నప్పుడు ఇసుకదందా, నల్లబెల్లం, గంజాయి వంటి అక్రమ వ్యాపారాలతో దండిగా సంపాదించుకున్నారే కానీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరిన ధర్మసోత్ మేగ్యా, దాసరి రాజు, ధర్మసోత్ లక్‌పతి, వెంకన్న, రామ్మూర్తి, అనిల్ మరికొందరికి పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరి కృష్ణారెడ్డి, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

చెక్‌డ్యాం పరిశీలన
నర్సింహులపేట: మండలంలోని ముంగిమడుగు శివారు అకేరు వాగుపై ధ్వంసమైన చెక్‌డ్యాంను ఎమ్మెల్యే రామచంద్రునాయక్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. నీరు నిల్వ ఉండడానికి చేపట్టాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడారు. త్వరగతిన పనులు చేపట్టాలని అధికారులను అదేశించారు. ఐబీ ఎస్ఈ సుదర్శన్, డీఈ రాజ్‌కుమార్, జెడ్పీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, సర్పంచ్‌లు శంకర్, సామిరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

యువతకు నైపుణ్యం కావాలి


సర్టిఫికెట్లతో విద్యార్థులు

మహబూబాబాద్ అర్బన్: ఏదేశ అభివృద్ధి అయినా యువశక్తి పైనే ఆధారపడి ఉంటుందని జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం తెలంగాణ భవన కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మిక పిల్లలకు ఉచితంగా భవిష్యత్ ప్రణాళిక శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతలో నైపుణ్యం కొరతను తీర్చడం కోసం తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ ఆధ్వర్యంలో 41రకాల కంప్యూటర్ కోర్సులను, యాప్‌తో ఆన్‌లైన్‌లో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. అనంతరం 180 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్ ప్రకాష్, సభ్యులు దాసరి రాజేంద్ర, మండవ వంశీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన మహిళలకు రక్షణ కల్పించాలి

గూడూరు: ప్రభుత్వం లంబాడ గిరిజన మహిళలకు రక్షణ కల్పించాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు భూక్య పద్మ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన ఎల్‌హెచ్‌పీఎస్ మహిళా విభాగం సమావేశంలో ఆమె మాట్లాడారు. నిరుపేద లంబాడ గిరిజనులు బతుకుదెరువు కోసం ఊళ్లు వదిలి జిల్లా కేంద్రాల్లో కూలీ పనులు చేసుకుంటూ నివసిస్తున్నారు. ఈక్రమంలో వరంగల్ జాన్‌పాకలో తేజావత్ బుజ్జి అనే మహిళ గుడుంబా విక్రయిస్తుందనే నెపంతో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ రమేష్ మహిళా అని చూడకుండా కర్రతో కొట్టి చిత్రహింసలకు గురిచేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులు సీఐపై చర్య తీసుకోవాలని ఆమె కోరారు.

రహదారి నిర్మాణం చేపట్టొద్దు


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బాధితులు

గార్ల: రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి ఆర్అండ్‌బీ రోడ్డుకు రహదారి కలిపే విషయంలో పేదల ఇళ్ల మీది నుంచి రహదారి తీస్తే సహించేది లేదంటూ బాధితులు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. నిరుపేదలు కట్టుకున్న ఇళ్ల మీది నుంచి రహదారి నిర్మాణం చేపడతామని పేర్కొనడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ విషయంపై నేడు కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ధర్నా అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్ స్వాతిబిందు, ఎంపీడీఓ రవీందర్‌కు అందజేశారు. కార్యక్రమంలో బాధితులు బానోత్ లాలు, తోడేటి శ్రీను, గుండి శ్రీను, మేకల కళమ్మ, బాసు, కోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు బాసటగా అసోసియేషన్


సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ బాధ్యులు

హబూబాబాద్: విదేశాలలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన పిల్లలతోపాటు వారి తల్లిదండ్రులకు అన్నివిధాలుగా ఎన్ఆర్ఐ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ బాసటగా నిలుస్తుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నూకల అంజివర్ధన్‌రెడ్డి అన్నారు. స్థానిక పీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం అసోసియేషన్ ప్రథమ సమావేశంను పర్కాల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా అంజివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. పిల్లల చదువులు, ఉద్యోగాలు, పార్ట్ టైం ఉపాధి, వీసాలు తదితర సమస్యలపై కూడా అసోసియేషన్ బాసటగా చేయూతనందిస్తుందన్నారు. కార్యక్రమంలో వెంకటరంగారెడ్డి, వీరారెడ్డి, మర్రి యాదవరెడ్డి, భరత్‌కుమార్, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. సమావేశం అనంతరం అసోసియేషన్ జిల్లా అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ సలహాదారుగా పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, కన్వీనర్లుగా పర్కాల రవీందర్‌రెడ్డి, కోకన్వీనర్లుగా సౌజన్య, ఉమాదేవి, యాళ్ల మురళీధర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

నిల్వ, అమ్మకాల రిజిస్టర్ తప్పనిసరి

దంతాలపల్లి: ఎరువుల నిల్వ, అమ్మకాల రిజిస్టర్ తప్పనిసరిగా ఉపయోగించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రావు అన్నారు. మండలకేంద్రంతోపాటు మండలంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి కుమార్‌యాదవ్‌తో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజువారీగా స్టాక్ బోర్డుపై చూపాలన్నారు. యాసంగి వరి పంటలకు వాడే యూరియా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇవ్వాలని కోరారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి


మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్: మహబూబాబాద్ పార్లమెంట్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ ఈస్ట్ జోన్ ఇన్‌చార్జ్ కందికంటి విజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి విజయ్‌కుమార్ హాజరై మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేడ్కర్, కాన్షిరాం చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ ఈస్ట్ జోన్ ఇన్‌చార్జ్ దార్ల శివరాజ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవీందర్‌నాయక్, మానుకోట జిల్లా అధ్యక్షుడు ఉపేందర్, జిల్లా ఇన్‌చార్జ్‌లు దార ప్రసాద్‌రావు, విజయ్‌కాంత్ పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న ఎల్లయ్య

నెహ్రూసెంటర్: ఎంఆర్‌పీఎస్ దండోర ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన హైదరాబాద్‌లో మాదిగల అభ్యున్నతి–సముచిత స్థానం కల్పించాలని, జరగనున్న రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఎంఆర్‌పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కోండ్ర ఎల్లయ్య పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగజాతి అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు పాటుపడాలని కోరారు. మాదిగ సమాజాన్ని ఓటు బ్యాంకుగా మాత్రమే పాలకులు చూస్తున్నారని, అందరు ఏకతాటిపైకి వచ్చి అభివృద్ధి, అభ్యున్నతి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సందీప్, శ్రీను, రాధా, సుధా, ప్రవీణ్, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

వేం నరేందర్‌రెడ్డిని కలిసిన నాయకులు

మహబూబాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వానికి సలహాదారుడిగా నియామకమైన వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో బుధవారం పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సుదర్శనాచారి, నాయకులు లింగస్వామి, రమేష్ యాదవ్, యాకూబ్ ఉన్నారు.
నెల్లికుదురు: వేం నరేందర్‌రెడ్డిని మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బాలాజీనాయక్, కాంగ్రెస్ నాయకులు కాసం రంజిత్‌రెడ్డి, జెల్ల వెంకటేష్, ఇట్టే దేవేందర్‌రెడ్డి, మల్లేశం, వెంకట్‌రెడ్డి, సతీష్ తదితరులు ఉన్నారు.

ఆసరా పింఛన్లు రూ.4వేలు ఇవ్వాలి

గార్ల: ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఈనెల నుంచి ఆసరా పింఛన్లు రూ.4వేలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అర్హులైన రైతులందరికీ యాసంగి రైతుబంధు నేటికి ఇవ్వలేదన్నారు. ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని నేటికీ చేయలేదన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీకీ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకుడు రాజారావు, అంబటి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

వరకట్న వేధింపులపై కేసు నమోదు
డోర్నకల్: అదనపుకట్నం కోసం వివాహితను వేధింపులకు గురి చేసిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు డోర్నకల్ ఎస్సై ఝాన్సీ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. చాప్లాతండాకు చెందిన గుగులోత్ అనితకు తెల్లబండతండాకు చెందిన గుగులోత్ నరేష్‌కు 2021 జూన్‌లో వివాహం అయిందన్నారు. కాగా వివాహ సమయంలో అనిత కుటుంబ సభ్యులు నరేష్‌కు వరకట్నం కింద రూ.4లక్షల నగదు, 15తులాల బంగారం, రూ.5లక్షల విలువైన ఇంటి సామగ్రి అందించారు. నరేష్ ప్రస్తుతం హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. వీరికి 10నెలల పాప ఉంది. పాప పుట్టడంతో రూ.20లక్షలు అదనపు కట్నం తేవాలంటూ నరేష్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులు వేధింపులకు గురి చేస్తుండటంతో అనిత స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించింది. భర్త నరేష్, అత్త కాంతి, ఆడబిడ్డలు జర్పుల విజయ, జాటోత్ సత్య, జాటోత్ చిట్టితోపాటు ఆమె భర్త చరణ్‌పై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బావిలో దూకి యువకుడి ఆత్మహత్య
కేసముద్రం: మానసికవ్యాధితో బాధపడుతున్న ఓ యువకుడు బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని కాట్రపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తూళ్ల యాకాంబ్రం, సాంబలక్ష్మి దంపతుల కుమారుడు ప్రశాంత్(21) అనే యువకుడు డిగ్రీ చదువుతున్నాడు. ఈక్రమంలో అతడు కొంత కాలంగా మానసికవ్యాధితో బాధపడుతున్నాడు. ఈమేరకు తెల్లవారుజామున ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన అతడు, ఊరిచివర ఉన్న నల్లాల బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అటుగా వెళ్లిన స్థానికులు మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కాగా బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పోక్సో కేసు నమోదు
డోర్నకల్: యువతిపై వేధింపులకు పాల్పడిన ఓ యువకుడిపై పోక్సో కేసు నమోదైంది. ఎస్సై ఝాన్సీ బుధవారం మాట్లాడుతూ.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన చెక్కల మధు అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమిస్తున్నానంటూ వేధింపులకు గురి చేస్తు రెండు రోజుల క్రితం ద్విచక్రవాహనంపై మరో గ్రామానికి తీసుకెళ్తుండగా యువతి బంధువులు పట్టుకున్నారన్నారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు మధుపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆటో చోరీ
డోర్నకల్: స్థానిక సుభాష్‌వీధిలో ఇంటి ముందు నిలిపిన ఆటో చోరీకి గురైంది. డోర్నకల్ ఎస్సై బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. సుభాష్‌వీధికి చెందిన వీరస్వామి ఈనెల 21వ తేదీ రాత్రి తన ఆటోను ఇంటి ముందు నిలిపి ఉంచగా గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు తెలిపారు. వీరస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

నిధులు విడుదల చేయాలి
నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపాలిటీకి గత ప్రభుత్వం ఇచ్చిన జీఓల నిధులు తక్షణమే విడుదల చేసి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని 36వ వార్డు కౌన్సిలర్ బి.నీరజారెడ్డి ధర్మన్న, సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్‌చేశారు. నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని 14 వార్డుల్లో సీపీఐ బుధవారం ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మీ, నర్ర శ్రావణ్, మేక వీరన్న, ఫాతిమా, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి
నెల్లికుదురు: ఫిబ్రవరి 11, 12న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ మండల బాధ్యుడు బాబు పిలుపునిచ్చారు. బుధవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ఉదయ్ కిరణ్, రవి, భిక్షపతి, దయాకర్, పరంకుశ చారి, స్రవంతి పాల్గొన్నారు.

సొంత భవనం నిర్మించాలని వినతి
కురవి: మండల కేంద్రంలో ఎస్సీ బాలికల వసతిగృహానికి సొంత భవనాన్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశాడు. ప్రస్తుతం అద్దె భవనంలో నిర్వహిస్తున్నారని మధు తెలిపాడు. కార్యక్రమంలో సంఘం నాయకులు డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు, నాయకులు వీరేందర్, మురళీ, గణేష్, జశ్వంత్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన
మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-2లో అంగన్‌వాడీ టీచర్ పి.సుధ ఆధ్వర్యంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా ఉపేంద్ర, ఏఎన్ఎం పద్మ, ఆశవర్కర్ రమ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం
గార్ల: మండలంలోని గుంపెళ్లగూడెం గ్రామానికి చెందిన 25 మంది యువకులు తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదానం చేశారు. తలసేమియా, సికిల్‌సెల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాలోత్ వెంకట్‌లాల్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కొమ్మన బోయిన సతీష్, మాజీ సైనికుడు కిరణ్, మదార్, రాము, సందీప్, నాగరాజు, వీరన్న, సత్యం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన
దంతాలపల్లి: నర్సరీలలో మొలకెత్తే విత్తనాలను ఎంచుకొని జాగ్రత్తగా మొక్కలు పెంచాలని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని గున్నెపల్లి, రేపాని, కుమ్మరికుంట్ల గ్రామాలలో తిరిగి నర్సరీలను పరిశీలించారు. మొక్కలకు తగిన నీటి సౌకర్యం కల్పించాలన్నారు.

కుర్చీల అందజేత
కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి జెడ్పీ హెచ్ఎస్ కాంప్లెక్స్‌కు అన్నారం గ్రామ యూపీఎస్‌కి చెందిన సూర్యప్రకాశ్, బేరువాడ యూపీఎస్‌కి చెందిన బి.వెంకన్న, సంధ్యారాణి టీచర్లు బుధవారం 60 కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం.కనకయ్య, శ్రీధర్, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళాసేన జిల్లా అధ్యక్షురాలిగా స్రవంతి

నెహ్రూసెంటర్: సేవాలాల్‌సేనా జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మండలంలోని పర్వతగిరి గ్రామం సోమ్లాతండాకు చెందిన భూక్య స్రవంతిని నియమించినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్ననాయక్ బుధవారం తెలిపారు.

దుస్తుల పంపిణీ
నెల్లికుదురు: ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామంలో నిరుపేద సోమక్కకు వద్దిరాజు రవిచంద్ర పుట్టిన రోజును పురస్కరించుకుని రవిచంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం పండ్లు, దుస్తులు అందించారు. కార్యక్రమంలో వెంకన్న, గ్రామస్తులు అశోక్ గౌడ్, శ్రీనువాస్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వైద్యపరీక్షలు
కురవి: మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో దివ్యాంగులకు బుధవారం డాక్టర్ నిషాంత్ ఫిజియోథెరఫీ పరీక్షలను నిర్వహించారు. వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సంబురాలు
మహబూబాబాద్ రూరల్: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని టీపీసీసీ ఓబీసీ విభాగం స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు ఆధ్వర్యంలో బుధవారం సంబురాలు నిర్వహించారు.

వీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శిగా తిరుపతి

గూడూరు: మండల కేంద్రానికి చెందిన రుద్ర తిరుపతి వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు చలగోల వెంకన్నగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి వినోద్‌కుమార్‌రెడ్డి బుధవారం తెలిపారు.

ఆటలపోటీలు
మహబూబాబాద్ రూరల్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని రెడ్యాల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం హీరాసింగ్, మోహన్ నాయక్, ఇస్మాయిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాద స్థలం పరిశీలన
కొత్తగూడ: మండలంలోని కిష్టాపురం గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద వివరాలు తహసీల్దార్ రమాదేవి బుధవారం తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణాలు, జరిగిన నష్టం, స్థానికుల సాక్ష్యాలతో నివేదిక రూపొందించారు.

మహాసభలకు తరలిరావాలి
కొత్తగూడ: ఖమ్మం జిల్లా కేంద్రంలో మార్చి 2నుంచి జరిగే విప్లవ పార్టీల ఐక్యత మహాసభలకు మండలం నుంచి భారీగా తరలిరావాలని ప్రజాపంథా జిల్లా నాయకుడు కొత్తపల్లి రవి బుధవారం పిలుపునిచ్చారు.

ఆదర్శంగా తీసుకోవాలి
మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో బుధవారం కేంద్ర ప్రభుత్వం కర్పూరి ఠాకూర్‌కు భారత్ రత్న ప్రకటించడంపై నోపా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వై.కృష్ణప్రసాద్ నాగన్న, ఉపేందర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను సాధించాలి
కేసముద్రం: అంబేడ్కర్ ఆశయాలను సాధించే దిశగా యువత నడవాలని తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు అన్నారు. బుధవారం సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వల్లందాసు రవి, ప్రధాన కార్యదర్శి సామెల్, మందుల కృష్ణమూర్తి, వెంకన్న, పోలెపాక నాగరాజు, అనంతరాములు, సోమారపు శ్రీరాములు, సారయ్య పాల్గొన్నారు.

జాతీయ బాలికా దినోత్సవం



డోర్నకల్: స్థానిక కస్తూర్బా పాఠశాలలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో బాలికలు రంగుల ముగ్గులు వేశారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దామంటూ బాలికలు నినదించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్ :
9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
ఐ. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646